చంద్రకళ కబురు చెయ్యగా, వాళ్ళింటికి వెళ్ళాను—

* * *

అలా జరుగుతుందని అనుకోలేదు!

వూహించని ఆ సంఘటనను ఎదుర్కొని ఎలా బయట పడ్డానో గానీ, నిజంగా అవి భయంకరమైన క్షణాలే...!



# కథ కాదు

బి.వి.డి. ప్రసాదరావు

* * *

చంద్రకళ మా వీధి అమ్మాయే....

అప్పుడప్పుడు మా ఇంటికి వస్తూండేది అమ్మతో ఆమెకు పరిచయం వుంది.

గుర్తున్నంత వరకు చాలా తక్కువ సార్లే ఆమెతో సంభాషించాను. అది కూడా చాలా తక్కువ సేపే....

అంతే—

అటువంటిది- ఆమె అలా నా ముందు ప్రవర్తిస్తుందని. నేనే క్షణంలో కూడా అనుకోలేదు!

* * *

రాజు చెప్పింది విని. చాలా సేపు మాట్లాడలేకపోయాను....

నాకెదురైన సంఘటనే వాడూ రుచి చూడడం జరిగిందట!

రాజు మా వీధివాడే—

* * *

మంచం మీద నడుంవాల్చానేగానీ. నిద్ర పట్టడం లేదు—

ఉదయం జరిగిన సంఘటనే కళ్ళముందు కదలాడుతోంది—

చంద్రకళ!....

ఎందు కలా ప్రవర్తించింది!

ఆలోచనల మధ్య ఇరుక్కుపోయాను—

* * *

రాత్రి నిద్రలేకపోవడంతో కళ్ళుమండు తున్నాయి—

బజారులో వెంకట్ కలిశాడు.

అడిగాను: "కళ్ళేమిట్రా అంత ఎర్రగా వున్నాయి?"

"రాత్రి నిద్ర పట్టలేదురా...." అంటూ చెప్పాడు. షాక్—

నాకు, రాజుకు ఎదురైన సంఘటనే వాడికీ ఎదురైందట!-

వెంకట్ మా వీధివాడే—

* * *

మా వీధి చాలా చిన్నది— అటు, ఇటు కూడితే. మొత్తం 16 ఇళ్ళే వుంటాయి.

ఏ చెట్టు పండో తిని. ఆ పిట్ట, ఈ చెట్టు మీద 'రెట్ట' వేస్తే. ఆ చెట్టు మొలిచిం దన్నట్టు—

ఆ పెద్ద వీధిలో నించి వేరై ఈ పెద్ద వీధిలో నించి నెట్టబడి. మా వీధి వెలిసిం దన్నది నిజం—

ఆ పెద్ద వీధికి, ఈ పెద్ద వీధికి పొత్తులు లేకపోయినా; ఆ రెండు వీధులతో మా వీధి గొప్ప పొత్తు కలిగి వుంది—

ఇదంతా ఎందుకంటే. కల్తీ అయిన. 16 ఇళ్ళే వున్న మా చిరు వీధికి ఇంత చరిత్ర వుండగా. ఇంతవరకు కానరాని సంచలనం చంద్రకళ ద్వారా చోటు చేసుకోవడం పెద్దవింతే కదా. అని చెప్పడానికే—

* * *

మరో విషయం—ఆ చిరు వీధిలో 'పెళ్ళి వయస్సు' వచ్చిన మగవాళ్ళం— రాజు, వెంకట్, నేను— మేం ముగ్గురమే!

* * *

ఆ రోజు—

ఆ పెద్ద వీధిని దాటుకొని వచ్చిన పెళ్ళి వారు. చంద్రకళను చూసేసి. ఈ పెద్ద వీధిలో నించి వెళ్ళిపోయారు—

* * *

'చంద్రకళ'కు అది రెండో 'పెళ్ళి చూపుల' కార్యక్రమం—

ఆ చూపులకై వచ్చిన వారు, ఈసారి ఈ పెద్ద వీధిలో నించి వచ్చి, చంద్రకళను చూసేసి. ఆ పెద్ద వీధిలో నించి వెళ్ళి పోయారు.

* * *

ఇక్కడ తప్పక చేర్చవలసిన విషయం

'84 రక్తాక్షి ఉగాది సస్పెన్స్ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ

'పెళ్ళిచూపులలో చంద్రకళను చూసిన ఆ ఇరువర్గాలవారూ: నన్నూ. రాజును. వెంకట్‌ను దాటుకొనే వెళ్ళార'న్నది-

* * *

చంద్రకళకు అది ఏడవ పెళ్ళిచూపుల కార్యక్రమం-

ఇక్కడ- అప్పుడు. ఎప్పుడు లాగే.... కాస్తా అటు. ఇటులో తేడాలున్నా.... రావడాలు. పోవడాలు....

నన్నూ. రాజును. వెంకట్‌ను దాటుకు పోవడాలు— మామూలే!

* * *

రాజుకు రెండు రోజుల ముందే పెళ్ళయ్యింది.... వెంకట్‌కు నిన్ననే పెళ్ళయ్యింది.... నాకు ఈ రోజే పెళ్ళి....

* * *

మా ముగ్గురు పెళ్ళిళ్ళకు చంద్రకళ హాజరైంది....

మా ముగ్గురి పెళ్ళిళ్ళు వేరువేరురోజుల్లో అయినా మేం ముగ్గురం ఒకేరోజున— హైద్రాబాద్ వెళ్తామని ఇంట్లో చెప్పి. గుంతకల్ వెళ్ళి అక్కడ ఓ హాస్పిటల్‌లో తప్పుడు సమాచారాలిచ్చి- చెయ్యించుకున్నాం "వేసెక్టమీ" ఆపరేషన్ను!

ఆ ఆపరేషన్ అయిన రెండు నెలల తర్వాత మాకు పెళ్ళిళ్ళు అయ్యాయి—

* * *

ఇక్కడ ఒకవిషయం-"మేం కట్నాలు తీసుకొనే పెళ్ళిళ్ళు చేసుకున్నాం".

* * *

చంద్రకళకు పెళ్ళి అయ్యింది.

* * *

చంద్రకళ నించి పిలుపు వచ్చింది. వెళ్ళాను.

రాజు అప్పటికే అక్కడ వున్నాడు. వెంకట్ నా తర్వాత వచ్చాడు.

మా కాళ్ళకు మొక్కింది. చంద్రకళ....

* * *

ఇక్కడ ఒక విషయం—

మా వీధిలో—

ఆడవాళ్ళందరికీ మగవాళ్ళందరూ అన్నలు. తమ్ముళ్ళే—వయస్సులనుబట్టి.

* * *

చంద్రకళ—

ఆ రోజు మా ముగ్గుర్ని వేరు వేరుగా రప్పించుకొంది—

ఈ రోజు మా ముగ్గుర్ని ఒకేసారి రప్పించుకొంది—

ఆ రోజూ ఏడ్చింది—

ఈ రోజూ ఏడ్చింది—

అప్పుడు 'కోరిక'ను వెల్లడించింది—

ఇప్పుడు 'కృతజ్ఞత'ను తెలిపింది—

* * *

చంద్రకళ కోసం—

మా ముగ్గురం.... "మనిషి"లా ఆలోచించాం....

ముగ్గురుకు అమ్మడు పోయాం....

—ఒకదివి కొనగలిగాం!

* * *

కోరిన సంతానమే లభిస్తే. మా ముగ్గురం "ఆపరేషన్"కు ఎగ్రబాకే వాళ్ళమే కాదు-

* * *

కన్నవారింటికి వచ్చిన ప్రతిసారి మా ముగ్గురు భార్యలతో కలిసి నోములు నోస్తోంది చంద్రకళ- 'సంతానం' కోసం—

* * *

పిచ్చి చంద్రకళ— కాదు.... కాదు— పాపం ఆడపిల్ల—

* * *

పెళ్ళయ్యి ఆరు సంవత్సరాలై పోతూన్నా చంద్రకళకూ 'సంతానం' నిల్ !!!

●



## చలం

### చలం!

నువ్వు కొట్టిన దెబ్బకు
దిమ్మ తిరిగి
కళ్ళు తెరిచిందనుకుంటున్నావా
ఈ దేశం?

అబ్బే!
అంత తేలిగ్గా తెరవదు....
అసలు ఎవరికోసం అయితే నువ్వు
అర్థించావో
ఆ ఆడదే తెరవలేదు...
తెరవాలనీ లేదు...
మగాడికి అసలు అవసరమే లేదు-
వాడింకా శ్రీరామచంద్రుడే!
వాణ్ని నమ్ముకున్న ఆడది
మాడి మంటల్లో చావాల్సిందే!

అవును చలం!
నువ్వు చేసిన గాయం
ఇంకా పచ్చిగానే వుంది...
కాకుంటే
చాలా మందికి స్పర్శే లేదు-
చాకుతో నువ్వు కోసినా!
కొలిమిలో పెట్టి నువ్వు కాల్చినా!

—పి. వి. పూర్ణచంద్రరావు

